నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023

KAMAREDDY

పేజీలు : 8
PAGES




- వాహనాల కింద నలిగిపోతున్న మూగజీవాలు
- తాజాగా దగ్గి శివారులో చిరుత దుర్మరణం
- గతంలోనూ అనేక ఘటనలు
- కంచె ఏర్పాటుతోనే అడవి జంతువులకు రక్షణ
- ఆ దిశగా చర్యలు చేపట్టని ఎన్‌హెచ్ఏఐ అధికారులు

# చిరుతల మృత్యుఘోష

ఉభయ జిల్లాల్లో భారీగా పెరిగిన చిరుత పులులు

**వన్యప్రాణులకు** రక్షణ కరువైంది. చిరుతల వరుస దుర్మరణం కలకలం రేపుతున్నది. ఉమ్మడి జిల్లాలో మూగజీవాల మృత్యుఘోష ఆందోళన కలిగిస్తున్నది. రోడ్లను దాటే క్రమంలో అడవి జంతువులు వాహనాల కింద నలిగిపోతున్నాయి. ప్రధానంగా నిజామాబాద్-కామారెడ్డి జిల్లాల సరిహద్దులోని జాతీయ రహదారిపైనే వన్యప్రాణులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆయా ప్రమాదాల్లో చిరుతలు మృత్యువాత పడుతున్నా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఏమాత్రం స్పందించడం లేదు. వన్యప్రాణుల సంరక్షణకు రోడ్డుకు ఇరువైపులా కంచె (ఫెన్సింగ్) వేయాల్సి ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదు. ఫలితంగా దగ్గి శివారులో మరో చిరుత రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత చెందింది. గతంలో ప్రమాదాలు జరిగిన సమయంలోనే అధికారులు చర్యలు చేపట్టి ఉంటే తాజా ప్రమాదం జరిగేది కాదని జంతు ప్రేమికులు అంటున్నారు. ఇప్పటికైనా ఎన్‌హెచ్ఏఐ స్పందించి కంచె నిర్మించాలని కోరుతున్నారు.

– నిజామాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)




## చిరుతల దుర్మరణం

**2018 ఫిబ్రవరి 12**
నవీపేట్ మండలం జగ్గరావుఫారం ప్రాంతంలో రాత్రివేళ జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ చిరుత మృత్యువాత పడింది. రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

**2018 మార్చి 26**
లింగంపేట మండలం ఎక్కపల్లి తండా శివారులో ఓ చిరుత మృత్యువాత పడింది.

**2018 మే 11**
దేవితండా వద్ద చిరుత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది.

**2022 సెప్టెంబర్ 15**
సదాశివనగర్ మండలం దగ్గి అటవీ ప్రాంతంలో రెండేండ్ల వయసున్న చిరుత మృతి చెందింది.

**2023 ఫిబ్రవరి 9**
ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి శివారులో రోడ్డు దాటుతూ ఓ చిరుత మృత్యువాత పడింది.

**2023 డిసెంబర్ 14**
చంద్రాయన్‌పల్లి-దగ్గి శివారులో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మరో చిరుత చనిపోయింది. ఇలా తరచూ అడవి జంతువులు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడినా అధికారులు సంరక్షణ చర్యలు చేపట్టక పోవడం విషాదకరం.

వివరాలు 3లో



## 'యాసంగి'కి 60 టీఎంసీలు

- రేపటి నుంచి నీటి విడుదల
- మొత్తం 7.56 లక్షల ఎకరాలకు సాగునీరు
- ప్రణాళికలు సిద్ధం చేసిన ఎస్సారెస్పీ అధికారులు
- వారబందీ ప్రకారం కొనసాగనున్న నీటి సరఫరా

వివరాలు 8లో

## భక్తిమార్గం.. ధనుర్మాసం



- నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం
- ముస్తాబైన వైష్ణవాలయాలు
- నెలరోజులపాటు ఆధ్యాత్మిక శోభ

-వివరాలు4 లో..